సాక్షి ఏలూరు

ఆదివారం । 20 । ఆగస్టు । 2023



పోటెత్తిన భక్తులు

ద్వారకాతిరుమల: చినవెంకన్న క్షేత్రంలో శనివారం భక్తులు పోటెత్తారు. వేకువజాము నుంచి భక్తుల రాక మొదలైంది. అన్ని విభాగాలూ భక్తులతో కిటకిటలాడాయి.



అనుమానంతోనే చంపేశాడు

మునునూరు మండలం చిల్లబోయినపల్లి గ్రామంలో మహిళ హత్య కేసులో నిందితుడైన భర్తను పోలీసులు అరెస్ట్ చేశారు. IIలో ▸



వాండ్రంలో ఉద్రిక్తత

వాండ్రం గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనగా ఆర్డీఓ దాసి రాజు, డీఎస్పీ కె.శ్రీనాథ్ గ్రామస్తులతో చర్చించి శాంతి కమిటీని ఏర్పాటుచేశారు. IIలో ▸

పంచాయతీల్లో ఫ్యాన్ హవా

- నాలుగు సర్పంచ్ స్థానాలు వైఎస్సార్ సీపీ మద్దతుదారులు కైవసం
- వీరమ్మకుంటలో హోరాహోరీ పోరులో పైచేయి
- ఏలూరు జిల్లాలో 81.71 శాతం, 'పశ్చిమ'లో 79.20 శాతం పోలింగ్
- ఏలూరు జిల్లాలో 45 వార్డులకు 31 స్థానాలు కైవసం



ఓట్లు లెక్కిస్తున్న సిబ్బంది



వీరమ్మకుంటలో వైఎస్సార్‌సీపీ మద్దతుదారు గెలుపొందగా విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, జెడ్పీ చైర్‌పర్సన్ గంటా పద్మశ్రీ

సాక్షిప్రతినిధి, ఏలూరు: ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో జరిగిన పంచాయతీ పోరులో వైఎస్సార్ సీపీ సత్తాచాటింది. ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో పార్టీ మద్దతుదారులు మెజార్టీ స్థానాలను కైవసం చేసుకున్నారు. రెండు జిల్లాల్లో 4 సర్పంచ్ స్థానాలు, 57 వార్డు మెంబర్ల స్థానాలకు శనివారం పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు ప్రశాంతంగా ముగిశాయి. 80 శాతానికిపైగా వార్డు మెంబర్ల స్థానాలను, 90 శాతానికి పైగా సర్పంచుల స్థానాలను అధికార వైఎస్సార్ సీపీ మద్దతుదారులు కైవసం చేసుకుని ఉమ్మడి జిల్లాలో మరోసారి బలీయమైన శక్తిగా సత్తాచాటారు.

నాలుగు స్థానాలూ వైఎస్సార్ సీపీకే..

ఏలూరు జిల్లాలో నాలుగు సర్పంచ్ స్థానాలకు నోటిఫికేషన్ విడుదల చేయగా జంగారెడ్డిగూడెం మండలం శ్రీనివాసపురం సర్పంచ్ స్థానం ఏకగ్రీవమైంది. కాగా ఎన్నికలు నిర్వహించిన మిగిలిన మూడు స్థానాలను వైఎస్సార్ సీపీ మద్దతుదారులు కైవసం చేసుకున్నారు. వీటిలో పెదపాడు మండలం వీరమ్మకుంటలో జరిగిన ఎన్నికల్లో హోరాహోరీ పోరు సాగింది. ఈ పోరులో వైఎస్సార్‌సీపీ బలపర్చిన అభ్యర్థి మరడాని వెంకట లక్ష్మణ సోమేశ్వరరావు తన సమీప ప్రత్యర్థి, టీడీపీ మద్దతుదారుపై 286 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. అలాగే ముదినేపల్లి మండలం వణుదురు సర్పంచ్ స్థానానికి వైఎస్సార్‌సీపీ బలపరిచిన అభ్యర్థి చిన్నం సుగుణబాబు తన సమీప ప్రత్యర్థిపై 444 ఓట్ల మెజార్టీ సాధించారు. ఆగిరిపల్లి మండలం అడవినెక్కలం గ్రామ సర్పంచ్‌కు వైఎస్సార్‌సీపీ బలపరిచిన అభ్యర్థి వేము రాజు తన సమీప ప్రత్యర్థిపై 322 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.

దెందులూరు నియోజకవర్గంలో 14 వార్డు మెంబర్ల స్థానాలకు ఎన్నికలు జరగ్గా 10 స్థానాలను వైఎస్సార్ సీపీ మద్దతుదారులు, 4 స్థానాలను టీడీపీ మద్దతుదారులు కైవసం చేసుకున్నారు. ద్వారకాతిరుమల మండలంలో రెండు స్థానాలకు గాను రెండింటిని, చింతలపూడి నియోజకవర్గంలో నాలుగు స్థానాలకు నాలుగింటిని వైఎస్సార్ సీపీ మద్దతుదారులు గెలుపొందారు. కైకలూరు నియోజకవర్గంలో నాలుగు స్థానాలకు ఒకటి వైఎస్సార్ సీపీ, మూడు టీడీపీ, నూజివీడు నియోజకవర్గంలో ఏడు స్థానాలకు ఐదు వైఎస్సార్ సీపీ, 2 టీడీపీ, పోలవరం నియోజకవర్గంలో 6 స్థానాలకు 4 వైఎస్సార్ సీపీ, ఒకటి టీడీపీ మద్దతుదారులు, ఒకటి ఇతరులు దక్కించుకున్నారు. ఉంగుటూరు నియోజకవర్గంలో 8 స్థానాలకు 5 వైఎస్సార్ సీపీ, 2 టీడీపీ, ఒకటి జనసేన మద్దతుదారులు గెలుపొందారు.

81.71 శాతం పోలింగ్

ఏలూరు జిల్లాలో చిన్నపాటి సంఘటనలు మినహా ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. సర్పంచ్, వార్డు సభ్యులకు గాను ఖాళీలకు ఎన్నికలు జరగాల్సి ఉండగా ఏకగ్రీవాలు, సింగిల్ నామినేషన్ల దాఖలు వల్ల 33 పోలింగ్ కేంద్రాల్లో 3 సర్పంచులకు, 21 వార్డు సభ్యులకు అధికారులు పోలింగ్ నిర్వహించారు. పోలింగ్‌లో ప్రజలు ఉత్సాహంగా పాల్గొనడంతో 81.71 శాతం పోలింగ్ నమోదైంది. అలాగే జిల్లాలోని సమస్యాత్మక కేంద్రాల వద్ద అధికారులు, పోలీస్ యంత్రాంగం ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో అక్కడా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.

పశ్చిమగోదావరిలో..

పశ్చిమగోదావరి జిల్లాలో ఒక సర్పంచ్, 10 వార్డు మెంబర్ల పదవులకు ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో 79.20 శాతం పోలింగ్ నమోదైంది. మూడు సర్పంచ్ పదవులు ఖాళీ కాగా నోటిఫికేషన్ విడుదల చేశారు. వీటిలో రెండు ఏకగ్రీవం కాగా.. ఇరగవరం మండలం కావలిపురం సర్పంచ్ పదవికి ఎన్నిక జరిగింది. ఇక్కడ టీడీపీ మద్దతుదారు గెలుపొందారు. అలాగే 10 వార్డు మెంబర్లకు పోలింగ్ జరగ్గా ఆరు స్థానాల్లో వైఎస్సార్ సీపీ, నాలుగు స్థానాల్లో టీడీపీ మద్దతుదారులు విజయం సాధించారు. నియోజకవర్గాల వారీగా పాలకొల్లులో రెండు స్థానాలకు రెండు, ఆచంటలో రెండు స్థానాలకు ఒకటి, భీమవరంలో ఒక స్థానానికి ఒకటి, తణుకులో రెండు స్థానాలకు ఒకటి, ఉంగుటూరులో ఒక స్థానానికి ఒకటి వైఎస్సార్ సీపీ మద్దతుదారులు గెలుపొందారు.



పెదపాడు మండలం వీరమ్మకుంటలో బారులు తీరిన ఓటర్లు

న్యూస్‌రీల్

ఆదుకున్న సీఎం సహాయనిధి



రూ.18 లక్షలకు ఎల్‌ఓసీ పత్రాన్ని అందిస్తున్న ఎంపీ శ్రీధర్‌బాబు

కామవరపుకోట: కాలేయ సంబంధిత వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రిలో పొందుతున్న కామవరపుకోటకు చెందిన వెలుగు జయరాజు కుమార్తె షరిస్మ వైద్య చికిత్సకు రూ.18 లక్షలు సీఎం సహాయనిధి నుంచి మంజూరైంది. షరిస్మకు మెరుగైన వైద్యం అందించాలని ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్ బాబు వైద్యులకు సూచించారు. ఏలూరులోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో శుక్రవారం షరిస్మ కుటుంబసభ్యులకు రూ.18 లక్షల సీఎం సహాయనిధి ఎల్‌ఓసీ పత్రాన్ని ఆయన అందజేశారు. కామవరపుకోట ఉప సర్పంచ్ మేడూరు రంగబాబు, రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ డైరెక్టర్ చిక్కుళ్ల శ్రీను, మైథిలి దుర్గారావు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

ప్రత్యేక ఆధార్ క్యాంపులు



దివ్యాంగులకు ఆధార్ నమోదు చేస్తున్న దృశ్యం

ఏలూరు(మెట్రో): విభిన్న ప్రతిభావంతులకు ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహించి ఆధార్ నమోదు చేస్తున్నామని గ్రామ/వార్డు సచివాలయాల జిల్లా నోడల్ అధికారి రమణ తెలిపారు. స్థానిక తంగెళ్లమూడిలోని మిషనరీస్ అఫ్ చారిటీ, మదర్ థెరిసా డిజెబిల్డ్ చిల్డ్రన్ ఆశ్రమంలో శనివారం ఆధార్ కేంద్రం ఏర్పాటు చేసిన 40 మందికి పైగా విభిన్న ప్రతిభావంతులైన చిన్నారులకు ఆధార్ నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అమలయ్యేందుకు సచివాలయ సిబ్బంది సహకారంతో ఆధార్ క్యాంపులు ఏర్పాటు చేశామన్నారు. ఆధార్ నమోదుతో పాటు ఫోన్ నంబర్ అనుసంధాన సేవలు అందిస్తున్నామన్నారు. ఆధార్ జిల్లా కో–ఆర్డినేటర్ రవి, సిబ్బంది వెంకటేశ్వరరావు, చైతన్య, ఆశ్రమ ఇన్‌చార్జి బ్రదర్ మరియన స్థియో, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి పద్మావతి పాల్గొన్నారు.

ఎన్‌ఎంఎంఎస్‌కు దరఖాస్తులు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్‌ఎంఎంఎస్) పరీక్షకు జిల్లాలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి పి.శ్యామ్‌సుందర్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల కుటుంబ వార్షిక ఆదాయం రూ.3.50 లక్షలలోపు ఉండాలని, జనరల్, బీసీ విద్యార్థులు రూ.100, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.50 పరీక్ష ఫీజు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఆన్‌లైన్‌లో సెప్టెంబర్ 15లోపు దరఖాస్తులు సమర్పించాలని ప్రింటెడ్ నామినల్ రోల్స్, ధ్రువీకరణ పత్రాలు ఏలూరులోని తమ కార్యాలయంలో సెప్టెంబర్ 19లోపు సమర్పించాలని సూచించారు. ఎన్‌ఎంఎంఎస్ పరీక్ష వచ్చే డిసెంబర్ 3న జరుగుతుందని తెలిపారు. మరిన్ని వివరాలకు ఏలూరులోని జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం, ప్రభుత్వ పరీక్షల సంచాలకుల కార్యాలయపు వెబ్ సైట్ (బీఎస్ఈ ఏపీ)లో సంప్రదించాలని సూచించారు.

హెచ్‌ఎం సస్పెన్షన్

సాక్షి, భీమవరం: పాఠశాల నియమ, నిబంధనలకు వ్యతిరేకంగా ప్రవర్తించిన ఆచంట మండలం వల్లూరు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నక్కా శామ్యూల్‌ను ఈనెల 18న విధుల నుంచి సస్పెండ్ చేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఆర్.వెంకటరమణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శామ్యూల్ పాఠశాల విద్యార్థులను కొట్టినట్లు వచ్చిన ఆరోపణలపై ఎంఈఓ ప్రాథమిక విచారణ ఆధారంగా సస్పెండ్ చేసినట్లు డీఈఓ ప్రకటనలో పేర్కొన్నారు.

వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలన

ఏలూరు(మెట్రో): ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయని కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ తెలిపారు. జిల్లాలో సర్పంచ్, వార్డ్ మెంబర్ ఖాళీలకు శనివారం జరుగుతున్న పోలింగ్ ప్రక్రియను ఏలూరు కలెక్టరేట్‌లోని వెబ్ కాస్టింగ్ పరిశీలన కేంద్రం నుంచి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలో 3 సర్పంచ్, 21 వార్డు సభ్యులకు ఖాళీలకు శనివారం పోలింగ్ నిర్వహించామన్నారు. మొత్తం 33 పోలింగ్ స్టేషన్లలో 12 పోలింగ్ కేంద్రాలు సమస్యాత్మకమైనవిగా గుర్తించామని, వీటిలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసి పోలింగ్ ప్రక్రియను పరిశీలించినట్లు చెప్పారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటుచేశామన్నారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలో పోలింగ్ జరిగేలా పటిష్ట ఏర్పాట్లు చేశామన్నారు. డీపీఓ తూతిక శ్రీనివాస విశ్వనాథ్ పాల్గొన్నారు.



కలెక్టరేట్ నుంచి పర్యవేక్షిస్తున్న కలెక్టర్

ప్రశాంతంగా పోలింగ్

ఏలూరు(మెట్రో): జిల్లాలో చిన్నపాటి సంఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. 33 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్‌కు పక్కా ఏర్పాట్లు చేశారు. కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశాలతో జిల్లా పంచాయతీ అధికారి, అదనపు జిల్లా ఎన్నికల అధికారి తూతిక శ్రీనివాస్ విశ్వనాథ్ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ క్యాస్టింగ్ సిస్టమ్ ఏర్పాటు చేసి ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియను కంప్యూటరులో బంధించారు. జిల్లాలో అన్నీ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ ఏర్పాట్లు చేయించారు. ముందుగా ఊహించినట్లే పెదపాడు మండలం వీరమ్ముకుంటలో ఇరు అభ్యర్థుల వర్గాల వారు బాహాబాహికి దిగినా పోలీసులు రంగప్రవేశంతో సమస్య సద్దుమణిగింది. మొత్తానికి జిల్లాలో గ్రామీణ ప్రాంతం ఓటర్లు విజ్ఞత ప్రదర్శించి 81.71 శాతం భారీ పోలింగ్ నమోదు చేశారు.



ఎన్నికల సామగ్రిని జిల్లా ట్రెజరీకి అప్పగిస్తున్న డీపీఓ విశ్వనాథ్

ఎంఐజీ ప్లాట్లకు విశేష స్పందన

ఏపీ సీఆర్డీఏ కమిషనర్ వివేక్ యాదవ్



నూజివీడు: నూజివీడులో మామిడి పరిశోధన స్థానం పక్కన ఏపీ సీఆర్డీఏ పర్యవేక్షణలో నెలకొల్పిన 'ఎంఐజీ జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్' ప్లాట్లకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందని, దీంతో ఈనెల 31 వరకు దరఖాస్తుల గడువు పొడిగించినట్టు ఏపీ సీఆర్డీఏ కమిషనర్ వివేక్ యాదవ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 40.78 ఎకరాల విస్తీర్ణంలో 393 ప్లాట్లతో లేఅవుట్‌ను తీర్చిదిద్దామని, గజం 8,500కు సులభ వాయిదాల పద్ధతిలో అందిస్తున్నట్టు పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల కోసం 10 శాతం ప్లాట్లు రిజర్వ్ చేయడంతో పాటు ధరలో రూ.20 శాతం రాయితీ కల్పిస్తున్నామని తెలిపారు. అలాగే నూజివీడు నియోజకవర్గానికి చెందిన రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల కోసం 5 శాతం ప్లాట్లు రిజర్వు చేశామని తెలిపారు. 150, 200, 250 గజాల వైశాల్యంతో కూడిన ప్లాట్లు అందుబాటులో ఉన్నాయని, రూ.26.88 కోట్లతో మౌలిక వసతులు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. నికర అమ్మకం ధరలో 10 శాతం మొత్తాన్ని చెల్లించి ప్లాటును బుక్ చేసుకోవాలని, ఈ–లాటరీ విధానంలో ప్లాట్లు ఎంపిక చేస్తామని తెలిపారు. మరిన్ని వివరాలకు ఫోన్ 0866–2527124 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

గృహ నిర్మాణాలు వేగిరపర్చాలి

ఏలూరు(మెట్రో): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పథకం కింద ఉంగుటూరు మండలం చేబ్రోలు జగనన్న కాలనీలో లేఅవుట్లలో జరుగుతున్న గృహనిర్మాణ పనులను రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ డాక్టర్ జి.లక్ష్మీషా శనివారం అధికారులతో కలిసి పరిశీలించారు. ఇక్కడ 5.93 ఎకరాల్లో 259 ప్లాట్లు వేశారు. అందులో 181 మంది అర్హులైన లబ్ధిదారులు ఇళ్ల స్థలాలను పంపిణీ చేయగా 84 మంది ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకున్నారు. మిగతా ఇళ్లు వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయి. ఈ సందర్భగా హౌసింగ్ ఎండీ గృహ నిర్మాణ లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈనెల 30న గృహప్రవేశాల కార్యక్రమం నేపథ్యంలో మౌలిక సదుపాయాల కల్పన పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. హౌసింగ్ పీడీ విజయ రామరాజు, అధికారులు పాల్గొన్నారు.



లేఅవుట్‌ను పరిశీలిస్తున్న హౌసింగ్ ఎండీ లక్ష్మీషా

శ్రీవారి క్షేత్రంలో జలప్రసాద కేంద్రాలు



జలప్రసాదం కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఈఓ

ద్వారకాతిరుమల: హైదరాబాద్‌కు చెందిన దివీస్ ల్యాబొరేటరీస్ లిమిటెడ్ వారు శ్రీవారి క్షేత్రంలో రూ.1.12 కోట్లతో నిర్మించిన ఏడు జల ప్రసాదం (వాటర్ ప్లాంట్లు) కేంద్రాలను శనివారం ఆలయ ఈఓ వేంద్ర త్రినాథరావు, ట్రస్టు బోర్డు సభ్యులు ప్రారంభించారు. అనంతరం భక్తులకు జల ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా ఈఓ త్రినాథరావు మాట్లాడుతూ స్వచ్ఛమైన జలాన్ని అందించేందుకు దివీస్ ల్యాబొరేటరీస్ లిమిటెడ్ వారు నిర్మించిన ఈ వాటర్ ప్లాంట్లను భక్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆలయ ఈఈ డీవీ భాస్కర్, ఏఈఓ మెట్టపల్లి దుర్గారావు, ఆచంట సురేష్, దివీస్ లేబొరేటరీస్ లిమిటెడ్ ప్రతినిధులు నగేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

శాశ్వత లోక్‌అదాలత్‌తో సత్వర పరిష్కారం

ఏలూరు (టూటౌన్): సమస్యల సత్వర పరిష్కారానికి ప్రజాప్రయోజనాల సేవల శాశ్వత లోక్‌అదాలత్‌ను వినియోగించుకోవాలని చైర్మన్ ఎ.మేరీ గ్రేస్ కుమారి కోరారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భవన్‌లో జిల్లా ప్రజాప్రయోజనాల సేవల శాశ్వత లోక్ అదాలత్‌పై శనివారం ఆమె అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శాశ్వత లోక్ అదాలత్‌పై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. న్యాయపరంగా ఉచితంగా సమస్యలు పరిష్కరిస్తామన్నారు. శాశ్వత లోక్ అదాలత్‌లో 10 రకాల సమస్యలకు సంబంధించిన కేసులను స్వీకరిస్తామని, వీటిలో రవాణా, తపాలా, టెలిఫోన్, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, ఆస్పత్రి, బీమా, విద్యా, విద్యాసంస్థల సమస్యలు, గృహాలు, రియల్ ఎస్టేట్, బ్యాంకు, ప్రైవేట్ ఫైనాన్స్ తదితర ప్రభుత్వ సేవలు పరిష్కరించుకోవచ్చునన్నారు. డీఆర్వో ఏవీఎస్ఎస్ మూర్తి మాట్లాడుతూ రెవెన్యూపరంగా సమస్యలుంటే మండలాల్లోని తహసీల్దార్ల ద్వారా సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. శాశ్వత లోక్ అదాలత్ సభ్యులు కె.చంద్ర శేఖర్, నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ బాపిరాజు, ఎల్‌డీఎం నీలాద్రి, అధికారులు, న్యాయవాదులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చైర్మన్ మేరీ గ్రేస్‌కుమారి

అరుణాచలానికి ప్రత్యేక బస్సు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): శ్రావణ పౌర్ణమి సందర్భంగా అరుణాచలం గిరి ప్రదక్షిణ చేసే భక్తుల సౌకర్యార్థం ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి ప్రత్యేక బస్సును ఏర్పాటుచేశామని డిపో మేనేజర్ బి.వాణి ఒక ప్రకటనలో తెలిపారు. బస్సు సర్వీసు ఈనెల 29న బయలుదేరి 30న ఉదయం శ్రీకాళహస్తి, కాణిపాకం, శ్రీపురంలో భక్తులకు దర్శన సౌకర్యం కల్పించి సాయంత్రానికి అరుణాచలం చేరుకుంటుందని పేర్కొన్నారు. అరుణాచలంలో 31న గిరి ప్రదక్షిణ అనంతరం కాంచీపురం కామాక్షి అమ్మవారి దర్శనం చేసుకుని ఏలూరుకు చేరుకుంటుందని తెలిపారు. ఒకరికి రూ.3 వేలు బస్సు చార్జీగా నిర్ణయించామని పేర్కొన్నారు.

'నవోదయ' దరఖాస్తులకు గడువు పెంపు

సాక్షి, భీమవరం: జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 25వ తేదీ వరకు గడువు పొడిగించినట్లు పశ్చిమగోదావరి జిల్లా విద్యాశాఖాధికారి ఆర్.వెంకటరమణ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. వచ్చే ఏడాది జనవరి 20న నిర్వహించే పరీక్షకు ప్రస్తుతం 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ప్రతిభ చాటిన విద్యార్థులు జవహర్ నవోదయ విద్యాలయంలో 6వ తరగతిలో చేరడానికి అవకాశముంటుందని తెలిపారు.



శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...

ఏలూరు జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 08812-253723 కు ఫిర్యాదు చేయండి.. ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష. రెండూ విధిస్తారు. అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ట అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెటింగ్, ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ ఆన్ లైన్‌లో, ఆఫ్ లైన్ తో పాటు గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ఇసుక బుకింగ్ మరియు డోర్ డెలివరీ సదుపాయం..
★ www.andhrasand.com ద్వారా ఇసుక ఆన్‌లైన్ లో బుక్ చేసుకునే సదుపాయం కల్పించిన JPVL సంస్థ..
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
ఉంగుటూరు	రూ. 755/-
కైకలూరు	రూ. 830/-
దెందులూరు	రూ. 860/-
ఏలూరు	రూ. 905/-

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
పోలవరం	రూ. 655/-
నూజివీడు	రూ. 815/-
చింతలపూడి	రూ. 860/-

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500
వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 97000 09944

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు

క్లుప్తంగా

చినవెంకన్నకు బంగారు, వెండి వస్తువుల సమర్పణ



ఈఓ త్రినాథరావుకు బంగారు, వెండి వస్తువులను అందిస్తున్న దాత వేణుగోపాలరావు

ద్వారకాతిరుమల: ద్వారకాతిరుమల చినవెంకన్నకు ఒక భక్తుడు శనివారం రూ.84 లక్షలు విలువైన బంగారు, వెండి వస్తువులను సమర్పించారు. విశాఖపట్నంకు చెందిన ఎం.వేణుగోపాలరావు ముందుగా కుటుంబ సభ్యులతో కలసి స్వామి, అమ్మవార్లను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 1.397 కేజీల బరువైన బంగారు పంచ పాత్రలు, ఉద్ధరణిని, అలాగే 1.510 కేజీల బరువైన వెండి పళ్లెంను ఆలయ ఈఓ వేంద్ర త్రినాథరావుకు అందజేశారు. ఆలయ పండితులు దాత కుటుంబానికి వేద ఆశీర్వచనాన్ని, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

31 మందిపై కేసు నమోదు

టి.నరసాపురం: అటవీ శాఖ అధికారుల విధులకు ఆటంకం కలిగించిన నేరంపై 31 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కె.సతీష్‌కుమార్ శనివారం చెప్పారు. ఈ నెల 17న అల్లంచర్ల అటవీ ప్రాంతంలోకి కామవరపుకోట మండలం జీలకర్రగూడెంకు చెందిన కొందరు అక్రమంగా ప్రవేశించి అడవిలో చెట్లను నరుకుతున్నారు. వీరు అటవీశాఖాధికారుల విధులకు ఆటంకం కలిగించారు. దీంతో అటవీ శాఖ బీట్ అధికారి రాజు ఫిర్యాదు మేరకు బేతిన వెంకట్రావుతో పాటు మరో 30 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

వాండ్రంలో ఉద్రిక్తత

- ఇరువర్గాల పరస్పర దాడులు
- కొనసాగనున్న పోలీస్ పికెట్

ఉండి: వాండ్రంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు శుక్రవారం రాత్రి తారాస్థాయికి చేరుకున్నాయి. యువకుల మధ్య తగాదా చిలికిచిలికి వర్గపోరుగా మారింది. గురువారం, శుక్రవారం ఘర్షణలు జరగ్గా, శుక్రవారం రాత్రి గ్రామానికి చెందిన మూడు సామాజిక వర్గాలకు చెందిన సుమారు 300 మంది కర్రలు, రాడ్‌లతో దాడి చేసి లూథరన్ చర్చి అద్దాలు ధ్వంసం చేశారు. ఈ ఘటనపై స్పందించిన ఆర్డీఓ దాసి రాజు, డీఎస్పీ కె.శ్రీనాథ్, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యుడు పొన్నమండ బాలకృష్ణ శనివారం గ్రామానికి చేరుకుని సర్పంచ్ దాసరి వెంకటకృష్ణ ఆధ్వర్యంలో ఇరుపక్షాల పెద్దలతో సమావేశమై పీస్ కమిటీని ఏర్పాటు చేశారు. కొందరు ఎస్సీ నాయకులు ఈ సమావేశాన్ని అడ్డుకుని ముందస్తు అరెస్టులు చేస్తేనే మిగిలిన వాటికి అంగీకరిస్తామని సమావేశం నుంచి వెళ్లిపోయారు. అనంతరం గ్రామంలోని లూథరన్ చర్చి వద్ద ఎస్సీలు, పలు సంఘాల ఎస్సీ నాయకులు సమావేశం కాగా ఆర్డీఓ దాసి రాజు వారి వద్దకు వెళ్లి పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఇప్పటికే నమోదైన కేసుల్లో వ్యక్తులను అరెస్టులు చేయాలని ఎస్సీలు, ఎస్సీ నాయకులు పట్టుబట్టగా, దర్యాప్తు జరుగుతోందని చట్టాన్ని అతిక్రమించిన ఇరు వర్గాల్లోని వారిపై చర్యలు తీసుకుంటామంటూ ఆర్డీఓ తెలిపారు. శుక్రవారం రాత్రి ఘటనతో గ్రామంలో మరికొద్ది రోజుల పాటు పోలీస్ పికెట్‌ను కొనసాగించాలని అధికారులు నిర్ణయించారు. భీమవరం రూరల్ సీఐ అడబాల శ్రీనివాస్, ఎస్సైలు కె.గంగాధరరావు, మోహన్‌రావు, ఏజీఎస్ మూర్తి ఉండి, భీమవరం, పాలకోడేరు, మొగల్తూరు, కాళ్ల తదితర పోలీస్‌స్టేషన్‌ల ఏఎస్సైలు, సిబ్బంది, అలాగే స్పెషల్ పోలీస్ సిబ్బంది గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకుంటున్నారు.

ఇరువర్గాలపైనా కేసులు నమోదు

గ్రామంలో 17న సాయంత్రం వారాల పండుగ నిర్వహిస్తున్న సమయంలో ఎస్సీ ఏరియాకు చెందిన కోనాల భాగ్యరాజు, అనిల్, దావీదు అనే వారు ద్విచక్రవాహనంపై దురుసుగా రావడంతో స్థానిక పెద్దలు వారిని వారించి పంపించారు. దీంతో 18వ తేదీ రాత్రి నడివీధిలో పాలపర్తి రామకృష్ణ మరికొంత మంది ఉండగా 15 మంది ఎస్సీలు కర్రలతో రాగా పెద్దలు వారిని కూడా వారించి పంపించారు. తరువాత కొద్దిసేపటికి రామకృష్ణ అతని స్నేహితులు జగదీష్, దినేష్, సతీష్ విడివిడిగా గ్రామంలోని గుడికి వెళుతుండగా భాగ్యరాజు, దావీదు, వర్మ అనేవారు నలుగురు వ్యక్తులను కొట్టారు. దీంతో గాయపడిన సదరు వ్యక్తులు భీమవరం ఆసుపత్రిలో చేరడంతో ఆసుపత్రి నుంచి అందిన సమాచారం మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. అలాగే 17వ తేదీ రాత్రి 7 గంటలకు గ్రామంలో వారాల పండుగను చూసేందుకు కోనాల అఖిల్, అతని స్నేహితుడు దావీదు అనే ఇద్దరు ద్విచక్రవాహనంపై గ్రామంలోని నడివీధికి వెళ్లారు. వీరిని శ్రీనివాస్, కిట్టయ్య, సతీష్, దినేష్, జగదీష్, రాజేష్, సాంబ అనే ఏడుగురు వ్యక్తులు వారిని కులం పేరుతో దూషించి, కొట్టడమే కాక ద్విచక్రవాహనాన్ని ధ్వంసం చేశారు. దీనిపై ప్రశ్నించిన కోనాల భాగ్యరాజు, కిశోర్‌పై దాడి చేశారు. గాయాలపాలైన వారు భీమవరం ప్రభుత్వాసుపత్రిలో చేరారు. ఆసుపత్రి నుంచి అందిన సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



వాండ్రంలో ఎస్సీలతో మాట్లాడుతున్న ఆర్డీఓ దాసి రాజు

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



ప్రమాదంలో మృతి చెందిన తాడి నాగరాజు

తాడేపల్లిగూడెం రూరల్: చినతాడేపల్లి వద్ద జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొని మోటారు సైక్లిస్ట్ మృతి చెందాడు. వివరాలిలా ఉన్నాయి. తణుకు పట్టణానికి చెందిన తాడి నాగరాజు (42) ఆటోకు సంబంధించిన సామగ్రి కొనుగోలు చేసేందుకు మోటార్‌సైకిల్‌పై ఏలూరు వెళ్లాడు. అనంతరం శుక్రవారం రాత్రి తిరిగి వెళుతుండగా, చినతాడేపల్లి వద్దకు వచ్చేసరికి వెనుక నుంచి వస్తున్న ఓ గుర్తు తెలియని వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో అదుపుతప్పి కింద పడిన నాగరాజు తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. మృతుని భార్య రాజేశ్వరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు రూరల్ హెడ్ కానిస్టేబుల్ డి.వెంకటేశ్వరరావు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

డీఈఎల్ఈడీ పరీక్ష ఫీజు చెల్లించండి

ఏలూరు (ఆర్ఆర్‌పేట): డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ (డీఈఎల్ఈడీ) నాలుగో సెమిస్టర్ 2021–23 బ్యాచ్ విద్యార్థులు, అనుత్తీర్ణులైన విద్యార్థులు పరీక్ష ఫీజులు చెల్లించాలని జిల్లా విద్యాశాఖాధికారి పి.శ్యామ్‌సుందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షలు సెప్టెంబర్‌లో జరుగుతాయని, అభ్యర్థులు అపరాధ రుసుము లేకుండా ఈ నెల 30వ తేదీ లోపు, రూ.50 అపరాధ రుసుముతో సెప్టెంబర్ 7వ తేదీ లోగా ఫీజులు చెల్లించవచ్చన్నారు. ఇందుకు సంబంధించి దరఖాస్తులు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయడానికి బీఎస్ఈ ఏపీ వెబ్‌సైట్ అందుబాటులో ఉందన్నారు. సాధారణ అభ్యర్థులు రూ.250 పరీక్ష రుసుమును వెబ్ అప్లికేషన్ పారమ్ నింపే ప్రక్రియలో కనిపించే పేమెంట్ గేట్‌వే ద్వారా రెగ్యులర్, ప్రైవేట్ అభ్యర్థులు వేర్వేరుగా చెల్లించాలన్నారు. ప్రైవేట్, రెగ్యులర్ అభ్యర్థులు ఒక సబ్జెక్టుకు రూ.125, రెండు సబ్జెక్టులకు రూ.150, మూడు సబ్జెక్టులకు రూ.175, నాలుగు నుంచి ఆరు సబ్జెక్టులకు రూ.250 చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

స్కూల్ బస్సుకు తప్పిన ముప్పు

కాళ్ల: సీసలిలో స్కూల్ బస్సుకు పెనుప్రమాదం తప్పింది. స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కాళ్లలో ఓ ప్రైవేట్ స్కూలుకు చెందిన బస్సు శనివారం సాయంత్రం స్కూలు నుంచి చిన్నారులను ఇంటికి తీసుకువెళుతోంది. సీసలిలో పంటకాలువ వంతెన పైకి రాగానే బస్సు అదుపుతప్పి వంతెన గోడను ఢీకొట్టింది. గోడ ధ్వంసమై బస్సు సగంపైనే కాలువవైపు ఒరిగింది. దీంతో భయాందోళనకు గురైన చిన్నారులు కేకలు వేయడంతో స్థానికులు స్పందించి విద్యార్థులను జాగ్రత్తగా బస్సులోంచి కిందకి దించారు. ఘటన సమయంలో బస్సులో సుమారు 60 మంది చిన్నారులు ఉన్నట్లు చెబుతున్నారు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు ఘటనా స్థలానికి చేరుకుని పిల్లలను ఇంటికి తీసుకువెళ్లారు. బస్సు డ్రైవర్ మద్యం తాగి ఉండడాన్ని గమనించి తల్లిదండ్రులు, స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న కాళ్ల పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని బస్సును స్టేషన్‌కు తరలించారు. దీనిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.



సీసలి వద్ద పంటకాలవ వైపు ఒరిగిన స్కూల్ బస్సు

బాల నేరస్తులతో స్నేహభావంతో మెలగాలి

ఏలూరు (టూటౌన్): జువైనల్ హోమ్‌లోని బాలలతో స్నేహభావంతో మెలగాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.రాజేశ్వరి అన్నారు. స్థానిక జిల్లా కోర్టు ఆవరణలోని న్యాయసేవా భవన్‌లో జువైనల్ జస్టిస్ కమిటీ సభ్యులు, నోడల్ అధికారులతో నిర్వహించిన ఒకరోజు వర్క్‌షాప్‌లో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జువైనల్ జస్టిస్ కమిటీ పనితీరు, ఎదుర్కొంటున్న సమస్యలు, తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. కస్టడీలోకి తీసుకున్న బాలలతో స్నేహభావంతో ఎలా మెలగాలి, రిహాబిటేషన్ కల్పించడం మొదలైన అంశాల వాటిపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పోక్సో జడ్జి ఎస్.ఉమాసునంద, ప్రిన్సిపల్ మేజిస్ట్రేట్ ఏలూరు, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి జిల్లాల ఏఎస్పీలు, జ్యువనైల్ జస్టిస్ బోర్డు సభ్యులు, డీఈఓ, జిల్లా ప్రొబేషనరీ ఆఫీసర్, డీసీపీఓ, సీడబ్ల్యూసీ సభ్యులు, డీఎంఅండ్‌హెచ్ఓ, పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఎల్ఎస్ఏ కార్యదర్శి రాజేశ్వరి

సాక్షి క్లాసిఫైడ్స్

Education

■ ONE SITTING 10th, 12th, B.A., B.Com., B.Sc., M.A., M.Com., M.Sc., B.Ed., BBA, BCA, MBA, Nursing Pharmacy, Dip. In VET. B.Tech., from Recog., Universities in India. (for Discont.) Exam in August. ✆ : 73383 76874 [R-63]

Real Estate

■ RJY పరిసర ప్రాంతాలలో ఇల్లు, స్థలాలు మరియు ఫ్లాట్స్ మీ బడ్జెట్‌లో 80% Loan సదుపాయంతో కలవు. వెంటనే సంప్ర : 83418 54747, 96663 79497 [V-6637]

PLOT FOR SALE

■ తాడేపల్లిగూడెం, సుబ్బారావుపేట, సత్యసాయి మందిరం దగ్గరలో 305చ.గ. ఈశాన్యం, 334 చ.గ.వాయువ్యం స్థలములు అమ్మబడును. సంప్ర॥94404 45492, 99668 85559. [P-1167192]

■ హైదరాబాద్,కొంపల్లి, సుచిత్ర, మేడ్చల్, గండి మైసమ్మ, ఆల్వాల్, శామీర్‌పేటరోడ్ ఏరియాల లోని ప్లాట్‌లు కొనబడును, అమ్మబడును. సంప్ర: 7382206646 [P-779351]

SHOP FOR SALE

■ తణుకు సొసైటి రోడ్డు సుధ హాస్పిటల్ దగ్గరలో తూర్పు ఫేసింగ్ 1st ఫ్లోర్ తో 3 షాపులు అమ్మకమునకు కలవు. వెంటనే సంప్ర: 8520047150, 9848776250 [P-1210764]

FLAT FOR SALE

■ తణుకు ఐక్యనగర్ శ్రీ కాలేజ్ వెనుక గోవర్ధన గ్రాండ్ అపార్ట్‌మెంట్ ఫస్ట్ ఫ్లోర్ తూ॥ఫే॥ ఫ్లాట్ 1050 SFT కార్ పార్కింగ్ సౌకర్యంతో అమ్మకం. సంప్ర: 99513 43777 [P-1210781]

■ తణుకు బైపాస్‌రోడ్ శ్రీరామచంద్ర అపార్ట్ మెంట్‌లో 3 బెడ్ రూమ్ & 2 బెడ్ రూమ్ ఫ్లాట్స్ అమ్మకము కలవు. సంప్ర: 95812 33533 [P-1210782]

■ ఏలూరు కొత్తపేట సబ్బవరపువారి వీధిలో శ్రీ హరిహర నిలయం న్యూ అపార్ట్‌మెంట్స్‌లో రెడీ టూ ఆక్యుపై ఈస్ట్ & వెస్ట్ ఫేస్ 3 BHK Flats 1438 Sft 42 Lakh అమ్మబడును. ఫోన్: 94901 72062 [V-2074]

■ ఏలూరు శ్రీరామ్‌నగర్ 10వ రోడ్ భారత్ రెసిడెన్సీ స్టిల్ట్+ జీ+, 3+లో 402 పడమర ఫేసింగ్ 3 BHK లగ్జరీ ఫ్లాటు, 1550SFT లో న్యూఫ్లాట్ గృహప్రవేశమునకు సిద్ధంగా ఉన్నవి అమ్మకము. సంప్ర: 94412 34626 [P-1233401]

BUILDING FOR SALE

■ ఏలూరు 1 టౌన్ బెస్టిపేట BGTO స్కూలు ఎదురు బజారు మధ్యలో 4 అ॥ దారితో 72 గ॥లలో బిల్డింగ్ G/F గోడౌన్ 1 & 2nd ఫ్లోర్‌లో 1BHK అద్దె 16000/- వస్తున్నది.Ph: 8074063460, 9441274401. [C-777156]

■ ఏలూరు RR పేట త్రినాథ్ ఫ్యాషన్ ఎదురుగా మెయిన్ రోడ్డుకు దగ్గర వాసావారివీధిలో 130 చ॥గ॥ వెస్ట్‌ఫేస్, G+4 కమర్షియల్ బిల్డింగ్ అమ్మబడును. ధర : 1.5 Cr. ఫోన్ : 94901 72062 [V-2098]

SITE FOR SALE

■ భీమవరం మండలం రాయలం గ్రామంలో (పద్మాలయ థియేటర్‌కు 1 K.M.) 30 అడుగుల రోడ్డుకు చేర్చి 4 సెంట్లు మరియు 5 సెంట్లు అమ్మకం. కాంటాక్ట్ : ✆ : 99480 87184 [R-1199475]

AGRI LAND FOR SALE

■ తాడేపల్లిగూడెం నల్లజర్ల రోడ్, పెదతాడేపల్లి మేకలసంతకు 500 మీటర్ల దూరంలో 3 ఎకరాల వ్యవసాయ భూమి అమ్మకం. ఫోన్ : 85006 41321, 96769 44652 [V-2058]

APARTMENT SALE

■ ఏలూరు కొత్తపేట గిలకలగేటు దగ్గర దాసరి ఎర్రయ్య గారి వీధిలో శ్రీ హరిహరనిలయం G+5 నెలకు లక్ష రూపాయల అద్దె వచ్చే న్యూ అపార్ట్‌మెంట్ అమ్మబడును. ఫోన్: 83330 85555 [V-2097]

TO - LET

■ సత్రంపాడు అంబికా గుడి దగ్గర టిప్‌టాప్స్ ఎదురుగా 600 చ॥గ॥ల రేకుల షెడ్డు, బోరు మోటార్, ట్రాన్స్‌ఫార్మర్‌తో సకల సౌకర్యములతో అద్దెకు కలదు. సంప్ర: 9440425246 [P-1167773]

Services

■ బంగారము బ్యాంకులలో, ప్రైవేట్, ఫైనాన్స్‌లలో తనఖాలలో ఉన్నవి మాత్రమే విడిపించి కొనబడును. వేలంలో ఉన్న బంగారం విడిపించి తక్కువ గడువు తోటి తనఖా ఇవ్వబడును. ✆ : 73966 71666 [R-6090]

■ మీ బంగారం బ్యాంకులో గాని ఏ ఇతర సంస్థలలో గాని తాకట్టులో వున్న మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును 100% స్పాట్ క్యాష్ ✆ 8897552200 [T-142]

BUSINESS OFFER

■ స్త్రీ/పురుషులు, చిన్న పెట్టుబడితో ప్రతినెల 25000/– ఫిక్స్‌డ్ వేతనంతో పాటు మీకు సరిపడ ఆదాయం పొందండి. ఫోన్ : 7386425653, 7416087357 [H-189383]

Wanted

■ ప్రముఖ ఫర్నిచర్ సంస్థలో పనిచేయుటకు రెండు సంవత్సరాల Tally లో అనుభవం గల (M/F) అకౌంటెంట్ కావలెను. అర్హత ఏదైనా డిగ్రీ. ఆకర్షణీయమైన జీతం, ఇవ్వబడును. సంప్రదించండి: 99886 36669 [P-1186151]

■ వర్క్ ఫ్రం హోమ్ గ్లోబల్ కంపెనీ గృహిణులు, రిటైర్డ్ నిరుద్యోగులు, స్టూడెంట్స్, చిరుద్యోగులు, టీమ్ లీడర్స్ కావలెను. P/T, F/T, Age: 20+ ఆకర్షణీయమైన జీతం. సంప్ర॥ 9014987064 [G-751567]

■ మీ మొబైల్ ద్వారా మా కంపెనీ అడ్వర్టైజ్‌మెంట్ పంపుతూ వారం వారం అధిక ఆదాయం పొందండి. మీ అడ్రస్ వాట్సప్ చేయండి. వివరాలకు కాల్ చేయండి. 95736 33520, 90596 33520. [M-1221522]

■ ప్రముఖ గ్లోబల్ కంపెనీలో పార్ట్ / ఫుల్ టైం పనిచేస్తూ.. అధికంగా సంపాదించే అవకాశం కలదు. స్త్రీ / పు. అర్హులు. వివరాలకు సంప్ర : 77029 63610 [V-797278]

■ మీరు ఉన్న చోటు నుండి డిజిటల్‌గా వర్క్ చేస్తూ ప్రముఖ గ్లోబల్ కంపెనీలో నెలకు మంచి ఆదాయం సంపాదించవచ్చు. పార్ట్ / ఫుల్ టైం. 100% ఎటువంటి ఫీజులు ఉండవు. ఫోన్ : 79956 36002 [V-797284]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకోనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 18K ఏజెంట్ కమీషన్ 3K. ఫోన్: 9848571888. [HA-529]

■ అంజన్న హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు Exp. స్త్రీ/పు/ నర్సులు కావలెను. జీతం: 18000/-నుండి 25000/- వరకు ఇవ్వబడును. కూకట్‌పల్లిలో, Hyd ఫోన్ : 9966568882, 9963489661. [HA-537]

■ TANMAYEE ఓల్డేజ్ హోమ్, YSR సర్కిల్ వద్ద, పైపులరోడ్డు, విజయవాడ, ఆడ, మగ అటెండర్‌లు, వంటమనిషి కావలెను. వయసు: 20 నుండి 50 సం॥. ఫోన్ : 9652423559/7093911010, 9573000987 [H-189567]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, కావలెను. సంప్ర॥ 9391912949, 040-40123376. [H-788737]

■ కన్సల్టెన్సీ కాదు. VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి M/F ఆయా, నర్సులు, వంటచేయువారు RMP & డాక్టర్స్ కావలెను. జీ: 12000-35000/-, ఫ్రీ రూమ్ + భోజనం, Hyd. ఫోన్ : 7995365999 [HA-530]

■ ఆనందసాయి స్వీట్ హోమ్ & బేకరి (పాలకొల్లు, అమలాపురం) నందు పనిచేయుటకు సేల్స్ బాయ్స్, గర్ల్స్ మరియు సూపర్ వైజర్స్ కంప్యూటర్ అనుభవం కలిగిన వారు కావలెను. భోజనం మరియు వసతి ఉచితం. సంప్ర: 85228 60009, 9390964148 [P-1210999]

■ Now Hiring Sales Staff, SRI Mahalaxmi Jewellers & Pearls, Jubilee Hills, Hyderabad. Join our Prestigious group for growth. Male Candidates only. Execullent pay. Ph: 9000703311, 9100112221, 9441436385. [HA-11739]

■ మా సంస్థయందు 8(MW) టర్బైన్ నందు పనిచేయుటకు 5 సంవత్సరాలు పైబడిన అనుభవం కలిగిన ఆపరేటర్లు కావలెను. అనుభవాన్ని బట్టి తగిన జీతం. నవ భారత్ లిమిటెడ్ జంగారెడ్డిగూడెం. సంప్రదించండి: 83329 95489 Mailid:hr@nbl.in, hr1@nbl.in [P-23]



గమనిక

సాక్షి తెలుగు దిన పత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందిం చాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటన దారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అనుమానంతోనే భార్యను చంపేశాడు

ముసునూరు: చిల్లబోయినపల్లిలో మహిళ హత్య కేసులో నిందితుడైన భర్తను అరెస్ట్ చేసినట్లు నూజివీడు సీఐ ఆర్.అంకబాబు చెప్పారు. శనివారం విలేకరులకు కేసు వివరాలను వెల్లడించారు. చిల్లబోయినపల్లికి చెందిన ఓలేటి రవీంద్ర భార్య నాగమణి (30) ఈ నెల 17న ఉదయం వరి పొలంలో కలుపు పనికి వట్లూరుకు ఆటోలో ఇతర కూలీలతో కలసి వెళ్లింది. సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చినపుడు ఆటో వద్ద నుంచి ఆమెను భర్త రవీంద్ర బైక్‌పై ఇంటి వద్ద దించి బయటకు వెళ్లాడు. కొంతసేపటికి అతను ఇంటికి రాగా భార్య నాగమణి అదే గ్రామానికే చెందిన శ్రీను అనే వ్యక్తితో మాట్లాడుతూ కనిపించింది. రవీంద్రను చూసి శ్రీను పారిపోయాడు. గతంలోనే శ్రీను, నాగమణి మధ్య వివాహేతర సంబంధం ఉందనే అనుమానంతో రవీంద్ర ఉండగా, భార్య శ్రీనుతో మాట్లాడటంతో అతని కోపం తారాస్థాయికి చేరింది. వెంటనే ఆమెను జుట్టు పట్టుకుని లోనికి ఈడ్చుకెళ్లి గొడ్డలితో తలపై మూడు చోట్ల నరకడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి రావడంతో నిందితుడు పారిపోయాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించి, పరారీలో ఉన్న నిందితుని అరెస్ట్ చేసిన నూజి వీడు రూరల్ సీఐ, ముసునూరు ఎస్సై ఎం.కుటుంబరావులను నూజివీడు డీఎస్పీ ఈడే అశోక్ కుమార్‌గౌడ్ అభినందించారు.



హత్య కేసు వివరాలు వెల్లడిస్తున్న సీఐ, ఎస్సై

గడపగడపకు సంక్షేమం



జంగారెడ్డిగూడెం రూరల్: లక్కవరంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఓ మహిళకు సంక్షేమ పథకాల వల్ల కలిగిన లబ్ధిని వివరిస్తున్న చింతలపూడి ఎమ్మెల్యే వీఆర్ ఎలీజా

గుట్టు తెలిసిందని.. గొంతు కోశాడు

- ప్రేమించి పెళ్లి చేసుకున్న వ్యక్తి దొంగ అని తెలిసి దూరం పెట్టిన భార్య
- విడాకులు కేసుపై ఆగ్రహిస్తూ అఘాయిత్యం.. చాకుతో గొంతు కోసి పరారీ



రక్తపు మడుగులో పడి ఉన్న సంధ్య మృతదేహం

ఆకివీడు: ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్యను అతి కిరాతకంగా హతమార్చిన ఘటన ఆకివీడులో శనివారం ఉదయం చోటుచేసుకుంది. ఎస్సై సత్యసాయి తెలిపిన వివరాల ప్రకారం.. ఆకివీడుకు చెందిన మారడుగుల వీర వెంకట సత్యనారాయణ పెద్ద కుమార్తె సాయి లక్ష్మీ కమల సంధ్యను స్థానికంగా నివసించే వి.రాంబాబు అనే యువకుడు ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. వీరికి 18 నెలల కుమారుడు ఉన్నాడు. కొద్దిరోజుల క్రితం రాంబాబు చైన్‌స్నాచింగ్ కేసులో జైలుకు వెళ్లి వచ్చాడు. అప్పటినుంచి భార్యాభర్తల మధ్య మనస్పర్థలతో సంధ్య పుట్టింటికి వెళ్లిపోయింది. భర్త ప్రవర్తన సరిగా లేకపోవడంతో విడాకుల కేసు పెట్టింది. ఈ నేపథ్యంలో శనివారం స్థానిక భీమేశ్వరస్వామి ఆలయానికి తండ్రి సత్యనారాయణతో కలిసి వెళ్లింది. ఆలయం నుంచి బయటకు వచ్చిన సంధ్యను అప్పటికే కాపుకాసి ఉన్న రాంబాబు విచక్షణారహితంగా చాకుతో పొడవడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. తండ్రి కేకలు వేస్తూ రక్తపు మడుగులో ఉన్న కుమార్తె వద్దకు వచ్చేసరికి రాంబాబు పరారయ్యాడు. గుడి నుంచి బయటకు వచ్చిన సంధ్యతో తనపై ఉన్న విడాకుల కేసును ఉపసంహరించుకోవాలని రాంబాబు చెప్పగా ఆమె నిరాకరించడంతో ఈ దారుణానికి పాల్పడ్డాడని తండ్రి సత్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై చెప్పారు. ఘటనా స్థలాన్ని డీఎస్పీ శ్రీనాథ్ పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు.



వి.సంధ్య (ఫైల్)

మృతదేహంతో ధర్నా

సంధ్య హంతకుడిని కఠినంగా శిక్షించాలని సీపీఎం ఆధ్వర్యంలో మృతురాలి బంధువులు పోలీస్‌స్టేషన్ ఎదుట ధర్నా చేశారు. డీఎస్పీ వచ్చే వరకూ ధర్నా కొనసాగించారు. రెండు గంటలకు పైగా ధర్నా చేయడంతో వాహనాలు నిలిచిపోయాయి.

కొవ్వొత్తులతో ప్రదర్శన

సంధ్య ఆత్మకు శాంతి చేకూరాలని, సంధ్య కుటుంబానికి న్యాయం జరగాలని ఆకివీడు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శనివారం కొవ్వొత్తులతో ప్రదర్శన నిర్వహించారు. స్థానిక పొట్టిశ్రీరాములు విగ్రహం నుంచి ప్రదర్శనగా వెళ్లి తహసీల్దార్, ఎస్సైకి వినతిపత్రం అందజేశారు. ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

త్వరలో ఎంఎస్ఎంఈ కార్యాలయాల ఏర్పాటు

ఆకివీడు: ఎంఎస్ఎంఈ కార్యాలయాలను త్వరలో భీమవరం, విజయవాడలో ఏర్పాటు చేయనున్నట్లు ఏపీ ఎంఎస్ఎంఈ వైస్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి పువ్వాడ రాజా అమర్‌నాథ్ చెప్పారు. హైదరాబాద్‌లో శుక్రవారం రాత్రి తెలంగాణ రాష్ట్ర ఎంఎస్ఎంఈ కార్యాలయాన్ని ప్రారంభించినట్లు శనివారం ఆయన ఫోన్‌లో స్థానిక విలేకరులకు చెప్పారు. ఏపీ కార్యాలయం నెల్లూరులో ఉందని, త్వరలో ఎంఎస్ఎంఈ ద్వారా ఉపాధి కల్పించే పథకాలకు రుణాలు అందజేస్తామన్నారు. సెప్టెంబర్ నుంచి లబ్ధిదారులకు ఆయా యూనిట్లు అందజేస్తామన్నారు. యూనిట్లకు సంబంధించిన దరఖాస్తుల్ని లబ్ధిదారులు ఎంఎస్ఎంఈ కార్యాలయాలకు అందజేయాలన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జాతీయ చైర్మన్ విజయ్‌కుమార్, ప్రసాదరెడ్డి, వేణుగోపాల్, కార్మికవర్గ ప్రతినిధులు పాల్గొన్నారని అమర్‌నాథ్ చెప్పారు. ఈ సందర్భంగా తనకు తెలంగాణ కమిటీ ఘన సత్కారం చేసిందని తెలిపారు.

SABAR DAIRY
Himatnagar, Gujarat
SABARKANTHA DISTRICT CO-OPERATIVE MILK PRODUCERS' UNION LIMITED
Sub Post Boriya, Himatnagar-383 006, Dist-Sabarkantha, Gujarat
Contact details: 8261926077, 8074561508
Email ID: osd.prananda@sabardairy.coop / parth@sabardairy.coop

Transport Contract Tender – Vijaya Vajra Scheme

Sabar Dairy, in collaboration with Andhra Pradesh Government (APDDCF Ltd.) is planning to supply fresh flavoured milk to all the AWC's of Districts Krishna, NTR, Eluru, East Godavari & West Godavari. This is to inform all interested parties for Tender of "Transporation service for supply of fresh flavoured milk (200 ml) pouches" in insulated boxes to all AWC's of the projects mentioned against the mandals in the tender. Interested parties can purchase the tender copy for Rs: 50/- from: Prananda Pvt Ltd #238/2, 3, Morsapudi Village, Nuzvid, Krishna-521 111. The tender would be completed in 2 phases: 1st Technical Evaluation through box tendering (offline) and 2nd Price Bid through reverse auction (online).

Starting date for purchase of tender form	Date: 21-08-2023, Time: 11.00 a.m.
Last date for purchase of tender form	Date: 30-08-2023, Time: 4.00 p.m.
Last date of submission of physical tender copy, Tender fee,EMD&all realted documents	Date: 31-08-2023, Time: 4.00 p.m.
Probable Date of Technical Bid Opening	Date: 01-09-2023, Time: 11.00 a.m.
Probable Date of Reverse Auction	Date: 06-09-2023, Time: 11.00 a.m.

Managing Director, Sabar Dairy

ఏలూరు నగరపాలక సంస్థ

బహిరంగ వేలము నోటీసు

ఆర్.ఓ.సి.నెం.4041/2012/ఎ1 తేది: 19.08.2023

ఏలూరు నగరపాలక సంస్థ పరిధిలోగల ఈ దిగువ ఉదహరించిన వివిధ మున్సిపల్ కాంప్లెక్స్ లోని ఖాళీగా ఉన్న షాపు రూములు బహిరంగ వేలము ద్వారా కేటాయించుటకుగాను ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 56, తేది.05.02.2011 మరియు ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 198, తేది.08.05.2012 నందలి నిబంధనలు మరియు పశ్చిమగోదావరి జిల్లా గెజిట్ సప్లిమెంటు సంఖ్య76, తేది.23.08.2014 ప్రకారము ఆదివారపు పేట, లవేటి అప్పలస్వామి మార్కెట్, మెయిన్ ఫిష్ మార్కెట్ షాపులను గుడ్ విల్ పద్ధతిపై కేటాయించుటకు మరియు బాపూజీ కాంప్లెక్స్, కందుల సూర్యం కాంప్లెక్స్ GF & FF, పాండురంగా కాంప్లెక్స్ బి బ్లాక్, క్యాటిల్ డిపో మొదటి అంతస్థు, వంగాయగూడెం చేపలచెట్టు, బోడిదిబ్బ, గజ్జలవారి చెరువు ప్రక్కన షాపు మరియు న్యూ ఫిష్ మార్కెట్ నందలి షాపులను అద్దె మొత్తముపై కేటాయించుటకు గాను తేది 28.08.2023 సోమవారము ఉదయం గం.11.00 నుండి ఏలూరు నగరపాలక సంస్థ కార్యాలయము ఆవరణ యందు బహిరంగ వేలము నిర్వహించుటకు నోటీసు జారీచేయడమైనది.

గుడ్ విల్ పద్ధతిపై షాపులను కేటాయించుటకు:

వ.నెం	వివరము	షాపు నెంబర్లు	మొత్తము షాపులు	గుడ్ విల్	సాల్వెన్సీ
1	ఆదివారపు పేట మార్కెట్ కాంప్లెక్స్	1,3,4,5,9,10,12,13, 14,15,17,18(General) 2,16 (SC) 6(PHC) 8(ST)	16	రూ.25,000	రూ.1,00,000
2	లావేటి అప్పల స్వామి మార్కెట్ కాంప్లెక్స్	1,3,4,5,9,10,11, 12,13,21(General) 2,7, (SC) 6(PHC) 8(ST)	14	రూ.25,000	రూ.1,00,000
3	మెయిన్ ఫిష్ మార్కెట్	76 (General) 87()	2	రూ.1,45,000 రూ.1,00,000	రూ.1,50,000 రూ.1,00,000

అద్దె ప్రాతిపదికపై షాపులను కేటాయించుటకు.

వ.నెం	వివరము	షాపు నెంబర్లు	మొత్తము షాపులు	డిపాజిట్ మొత్తము	సాల్వెన్సీ
1	వంగాయగూడెం చేపల చెట్టు మార్కెట్	1,3,4,6,9,10 (General) 2 (SC) 8(ST)	8	నగరపాలక సంస్థ వారు షాపుల వారీగా నిర్ణయించిన సాంవత్సరిక అద్దెపై 10 శాతము ధరవత్తుగా చెల్లించ వలయును.	రూ.1,00,000
2	బాపూజీ కాంప్లెక్స్	1,3()	2		
3	కందుల సూర్యం కాంప్లెక్స్ మొదటి అంతస్థు	8(ST)	1		
4	కందుల సూర్యం కాంప్లెక్స్ క్రింది అంతస్థు	9	1		
5	పాండురంగా కాంప్లెక్స్ బ్లాకు	15	1		
6	క్యాటిల్ డిపో మొదటి అంతస్థు	1,3,4,5,6,7 (General) 2 (SC) 8(ST)	8		
7	బోడిదిబ్బ	13 ()	2		
8	గజ్జలవారి చెరువు ప్రక్కన	2 ()	1		
9	న్యూ ఫిష్ మార్కెట్	4,5,9,19,20, 34,35,55, 56,57	10		

ఇతర వివరములకు ఆఫీసు పని వేళలలో అడిగి తెలుసుకోనగలరు. సంప్రదించవలసిన నెం.7013187783, 9849907144, 9492974794.

కమీషనర్,
నగరపాలక సంస్థ, ఏలూరు